అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- భరిణికాం, ఇజ్జాడపాలెం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'



భరిణికాంలో మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గోవిందపురం సచివాలయం పరిధిలోని భరిణికాం, ఇజ్జాడపాలెం గ్రామాల్లో ' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి అందుకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం ఉండాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహనరెడ్డి నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు మంజూరు చేసి వలంటీర్ల ద్వారా అందజేస్తున్నారన్నారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వి.విశ్వేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, గోవిందపురం పంచాయతీ సర్పంచ్ పిల్లా రాము, ఎంపీటీసీ సభ్యుడు ఇజ్జాడ రాముడు, ఎంపీటీసీ మాజీ సభ్యులు శటికం రాంబాబు, పల్లి సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివబాబు, ఏపీఎం ఎం.మాధవీలత, ఏపీవో ఆర్.సత్యవతి, పార్టీ నాయకులు ఇజ్జు శ్రీను, అదపాక రామారావు, యందవ మూర్తి, బగ్గు రమణ, జగ్గురోతు తవిటినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన



వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

లావేరు: పెదలింగాలవలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రెండు పూటలా పనులను సక్రమంగా చేయాలని సూచించారు. పరిశీలనలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



సర్పంచ్ అప్పన్నను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ తదితరులు

లావేరు: పోతయ్యవలస పంచాయతీ సర్పంచ్ కొంపెల్ల అప్పన్న తండ్రి, కొత్తకోట పంచాయతీ ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుమ్మడి దుర్గారావు అక్క ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలియడంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పోతయ్యవలస, చినకొత్తకోట గ్రామాలకు వెళ్లి అప్పన్న, దుర్గారావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడ మీసాల సీతన్నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చిలకలపల్లి పరందామయ్య, సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు ఉన్నారు.

ఎంపీడీవోకు సత్కారం



రమణమూర్తిని సన్మానిస్తున్న సచివాలయ ఉద్యోగులు

రణస్థలం: మండలాభివృద్ధి అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.వి.రమణమూర్తిని సచివాలయ ఉద్యోగుల మండల కమిటీ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఏవో ధనుంజయరావు, మండల సచివాలయ ఉద్యోగుల కమిటీ అధ్యక్షుడు లంక గణపతి, సభ్యులు సతీష్, పి.రామునాయుడు, ఎ.శంకరరావు, లక్ష్మి, గోవిందరావు, అమ్మోజీ బమ్మిడి, సీహెచ్ ఆశాలత, సుష్మ స్వరాజ్, లలిత, అనిల్‌వాసు, బాలకృష్ణ, రాంబాబు ఉన్నారు.

రైలు ప్రమాద క్షతగాత్రుడికి పరామర్శ



శంకరరావును పరామర్శిస్తున్న సాయికుమార్

రణస్థలం: ఒడిశాలో జరిగిన రైళ్ల ప్రమాదంలో పాతర్లపల్లి గ్రామానికి చెందిన అలుగోలు శంకరరావు గాయపడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అక్కడకు వెళ్లి శంకరరావు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన కోలుకుంటుండడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినట్టు సాయికుమార్ చెప్పారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి గుడివాడ అమరనాథ్ ప్రభుత్వం తరఫున రూ. లక్ష చెక్కును శంకరరావుకు మంగళవారం అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని బాధితుడు చెప్పినట్టు సాయికుమార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి సత్యనారాయణ, పాతర్లపల్లి గ్రామస్తులు ఉన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో ఆడిట్ డైరెక్టర్



ఆడిట్ డైరెక్టర్ హరిప్రకాష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

అరసవల్లి: రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లోనూ ప్రతి ఖర్చుకూ ప్రీ ఆడిట్‌ను చేయించడం వల్ల నిర్వహణలో పారదర్శకత కనిపిస్తుందని రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టర్ ఆర్.హరిప్రకాష్ అన్నారు. మంగళవారం అరసవల్లి ఆదిత్యున్ని దర్శించుకున్నారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఆలయాల నిర్వహణ ఖర్చులు, ఇతరత్రా వ్యవహారాల్లో ఎక్కడా అక్రమాలు చోటుచేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలన్నింటిలోనూ ఈ విధానాన్ని కొత్తగా అమలు చేసిందని, దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ శాఖ అధికారులు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలను నిరోధించాలి



నూతన జిల్లా ఫైర్ అధికారి మోహనరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్టేషన్ అధికారులు

శ్రీకాకుళం క్రైమ్ : అగ్ని ప్రమాదాల సంభవించినప్పుడు అధికారులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించరాదని నూతన జిల్లా అగ్నిమాపక శాఖాధికారి జడ్డు మోహనరావు అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిందని సమాచారం వచ్చిన వెంటనే యంత్రాలు, శకటాలతో సిద్ధమై ఘటనాస్థలికి త్వరితగతిన వెళ్లి మంటలను ఆర్పేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక సహాయాధికారి వరప్రసాదరావు, ఏడు స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించండి



మాట్లాడుతున్న డీఎస్పీ బాలచంద్రారెడ్డి

నరసన్నపేట: గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడానికి ప్రజలందరూ సహకరించాలని, అందరూ కలిసిమెలిసి ఉండాలని టెక్కలి డీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని సుందరాపురంలో మంగళవారం సాయంత్రం పోలీస్ చట్టాలపై అవగాహన సమావేశాన్ని నరసన్నపేట పోలీసులు నిర్వహించారు. దీంట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో సామరస్యంగా ఉండాలని, కులాలు, మతాల పేరున వివాదాలకు పాల్పడవద్దని సూచించారు. తప్పుడు ఫిర్యాదులు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నరసన్నపేట సీఐ డీ.రాము, ఎస్ఐ సింహాచలం మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా చర్యలు పాటించాలన్నారు. అపరచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామ పెద్ద సడగాన రవి, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో మార్పులు అవసరం

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

ఎచ్చెర్ల క్యాంపస్: వ్యవసాయ రంగం లాభసాటిగా మారాలంటే పంటల సాగులో మార్పులు అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి కె.శ్రీధర్ అన్నారు. సంతసీతారంపురంలోని కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రైతులు ఒకే పంటను పండించే విధానం నుంచి బయకు రావాలన్నారు. ఉద్యాన వన పంటలు, కూరగాయలు, వాణిజ్య, చిరు, తృన ధాన్యలు ఇలా అన్ని రకాల పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించటం, రసాయన, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. అగ్రికల్చర్ యూజీ, పీజీ చేస్తున్న విద్యార్థులు లాభసాటి వ్యవసాయం, సాగు విధానంపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పంటల సాగులో మార్పు, రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ కె.కృష్ణారావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.మోష, మేనేజ్‌మెంట్ సభ్యులు బడుమూరు శ్రీరాంమూర్తి, బి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఇప్పిలి కిశోర్, కె.దుర్గాశ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా చెస్ ఎంపికలు



విజేతలతో నిర్వాహకులు, చెస్ సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి అండర్–9 చెస్ పోటీలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. శ్రీకాకుళంలోని నానుబాల వీధిలో చెస్ శిక్షణ కేంద్రంలో మంగళవారం జరిగిన అండర్–9 బాలబాలికల జిల్లాస్థాయి చదరంగం పోటీలు మూడు రౌండ్లపాటు సాగాయి. ఈ పోటీల్లో మెట్ట తీక్షణ, రిత్విక్ నాయుడు, హితేష్ సాయి, మిహిర్ త్రిషన్, వెంకట్ వేదాంత్, పూర్ణ వెంకట్ విజేతలుగా నిలిచారు. వీరంతా త్వరలో కృష్ణా జిల్లాలో వేదికగా జరిగే రాష్ట్రపోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. క్రీడాకారులకు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులు బగ్గు అభినవ్, పీఎస్‌వీ అప్పాజీ, చంద్రమౌళి బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలను రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు పర్యవేక్షించారు.

కళాశాలలు గ్రామాలను దత్తత తీసుకోవాలి

- ఏయూ ఉన్నత అభియాన్ రీజినల్ కోఆర్డినేటర్ పావని



మాట్లాడుతున్న పావని

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతి కళాశాల ఐదు గ్రామాలను దత్తత తీసుకోవాలని ఉన్నత అభియాన్ రీజనల్ సమన్వయకర్త డాక్టర్ బి.పావని అన్నారు. నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం పక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శ్రీకాకుళం జిల్లా పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలకు సంబంధించి ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏయూకి చెందిన ఉన్నత భారత్ అభియాన్ రీజనల్ సమన్వయకర్త డాక్టర్ బి.పావని ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కళాశాల తప్పనిసరిగా ఉన్నత భారత్ అభియాన్‌లో రిజిష్టర్ చేసుకొని ఐదు గ్రామాలను దత్తత తీసుకోవాలన్నారు. ఇలా చేస్తేనే కేంద్ర మానవ వనరుల శాఖ నుంచి నిధులు మంజూరవుతాయన్నారు. ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్, బీఆర్ఏయూ అనుబంధ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యూబీఏ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

సమరయోధులను స్మరించుకోవాలి



వివిధ వేషధారణల్లో చిన్నారులు

శ్రీకాకుళం అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు భోగెల ఉమామహేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళంలోని బలగ గ్రంథాలయంలో చిన్నారులతో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలను మంగళవారం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. దేశం పట్ల ప్రేమతో మెలగాలని, మంచి మానవతా విలువలు, క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. నెహ్రూ, భగత్‌సింగ్, టంగుటూరి ప్రకాశం పంతులు, అంబేడ్కర్, భరతమాత వేషధారణల్లో చిన్నారులు అలరించారు. గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన, గ్రంథాలయ సహాయకురాలు కె.అనిత ఉన్నారు.

ఏడు క్వింటాళ్ల బియ్యం పట్టివేత



సీజ్ చేసిన బియ్యం వద్ద అధికారులు

గార: మండల కేంద్రం గార నుంచి ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియాన్ని ఓ వ్యాపారి ఆటోలో తరలిస్తుండగా విజిలెన్సు అధికారులు బోరవానిపేట దగ్గర దాడి చేసి మంగళావరం పట్టుకున్నారు. వీఆర్వో అప్పలరామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గార పంచాయితీ ఆరంగిపేటకు చెందిన పాట్నూరు నాగభూషణరావు తన ఇంటి నుంచి బోరవానిపేట మీదుగా ఆటోలో బియ్యం తరలిస్తుండగా విజిలెన్సు అధికారుల దాడుల్లో పట్టుబడినట్టు చెప్పారు. కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న బియాన్ని ఎంఎల్‌సీ పాయింటుకు, ఆటోను పోలీసుస్టేషన్‌కు అప్పగించామన్నారు.

కాకర్లవాని చెరువుపై కలెక్టర్‌కు నివేదిక

జలుమూరు: మండలంలోని చిన్నదూగాం పంచాయతీ పరిధి సర్వే నంబర్ 48, 59లలో ఉన్న కాకర్లవాని చెరువుపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్డీఓ బి.శాంతి తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు మంగళవారం కాకర్లవాని చెరువును పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఇళ్లు, ఇతర కట్టడాలతోపాటు ఆక్రమణలలో ఉన్న వాటిని తొలగించేందుకు గల అవకాశాలను జిల్లా కలెక్టర్ అనుమతి మేరకు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ, సర్వే శాఖల అధికారులతో కలిసి పరిశీలన చేసి పూర్తిస్థాయి నివేదిక అందించనున్నామన్నారు. ఈ చెరువును పూర్వస్థితికి చేర్చేందుకు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలన చేయనున్నామన్నారు. ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, డీపీఓ పి.రవికుమార్, తహసీల్దార్ బి.సత్యం, సర్వేయర్ నాగేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఏఈ వారాణాసి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదరంగం పోటీలు



లావేరు: చదరంగం పోటీల్లో విద్యార్థులు

లావేరు: మురపాక గ్రామంలోని శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం చదరంగం పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 11వ తేదీన బహుమతులు ప్రదానం చేయనున్నట్టు గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సహాయకుడు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

విజయ గణపతికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డు ఉన్న విజయగణపతి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఆంజనేయస్వామికి ..



పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని జగన్నాథ స్వామి ఆలయంలో వేంచేసిన శక్తిపథ ఆంజనేయ స్వామికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు.

సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు



పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక నక్కవీధిలోని ఉమా జఠలేశ్వరస్వామి ఆలయంలో సుబ్రమణ్యస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులతో అర్చకుడు మహేష్ అభిషేకాలు, అర్చనలు చేయించారు.

లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు



ఓ లాడ్జీలో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ఎస్సై లక్ష్మి

శ్రీకాకుళం క్రైమ్: లాడ్జీ యజమానులు కస్టమర్ల వివరాలను కచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.లక్ష్మి సూచించారు. సోమవారం అర్ధరాత్రి నగరంలోని పలు లాడ్జీలను రాత్రి పూట గస్తీలో భాగంగా తమ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అపరిచిత, అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు చేపడుతున్నామని, అటువంటి వారిని లాడ్జీ యాజమాన్యాలు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారికి లాడ్జీల్లో ఆశ్రయమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్లుప్తంగా

బోర్లకు మరమ్మతులు



మజ్జిగౌరమ్మ అలయం వద్ద బోరును బాగు చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండల కేంద్రమైన జి.సిగడాంలోని మజ్జి గౌరమ్మ ఆలయం, దళితవాడలో మరమ్మతులకు గురైన బోర్లను మంగళవారం బాగు చేశారు. పనులను సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ పర్యవేక్షించారు. మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బోర్లు పాడైతే వెంటనే సచివాయ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.

ఏఐఎం జిల్లా ఉపాధ్యక్షుడుగా రాము

జి.సిగడాం: అంబేడ్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) జిల్లా ఉపాధ్యక్షుడుగా జి.సిగడాం ఏపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వాండ్రంగి గ్రామానికి చెందిన చీర రాము ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో ఏఐఎం రాష్ట్ర సైనిక్ విభాగం కన్వీనర్ తైక్వాండో శ్రీను సమక్షంలో మంగళవారం జరిగిన సమావేశంలో తనను ఎన్నుకున్నట్టు రాము స్థానిక విలేకరులకు తెలిపారు.

మహిళలకు అండగా ప్రభుత్వం



మాట్లాడుతున్న చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. తమ్మినాయుడుపేట గ్రామంలో పల్లె పల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు వివరించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తరువాత తమ్మినాయుడుపేట పంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 3.45 కోట్లు ప్రయోజనం చేకూరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళీధర్‌బాబా, బెండు రామారావు, పైడి భాస్కరరావు, పంచాది నరసింహమూర్తి, వావిలపల్లి రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో మండల పరిషత్ జనరల్ నిధులు రూ. 4 లక్షలతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు, డ్రైనేజీ పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు పైడి వాసుదేవరావు, సత్తారు గోపి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ఘన జీవామృతాన్ని తయారు చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ రీసోర్స్ పర్సన్ మొట్ట ధనుంజయరావు అన్నారు. ఎస్ఎంపురం పేటలో ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఘన జీవామృతంలో భూమి సారవంతమవుతోందన్నారు. ప్రతి రైతు స్వయంగా ఘన జీవామృతం తయారు చేసుకొని వేసవి దుక్కుల్లో ఎరువుగా వినియోగించాలని సూచించారు. సిబ్బంది సన్యాసిరావు, మరేరామ్ పాల్గొన్నారు.

8 నుంచి శివకామేశ్వరాలయ వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: మొండేటి వీధిలోని శివకామేశ్వరస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం ఈ నెల ఎనిమిది నుంచి పదో తేదీ వరకు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆలయ నిర్వాహణ కమిటీ, షిర్డీసాయి సేవా సంఘం సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. పదో తేదీన స్వామివారి కల్యాణోత్సవాలు జరుగుతాయని చెప్పారు.